క్లుప్తంగా

52వ వార్డులో సీసీ రోడ్ల ప్రారంభం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్, జియ్యాని శ్రీధర్

విశాఖ విద్య: జీవీఎంసీ 52వ వార్డు గౌరీనగర్‌లో రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను గురువారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, ఏపీఎంఎస్ఎంఈడీసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజావసరాలను గుర్తించి కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. కాలనీల్లో మిగిలి ఉన్న సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి.ఎస్.కృష్ణ, వార్డు నాయకుడు జియ్యాని మారుతి తదితరులు పాల్గొన్నారు.

59వ వార్డులో 'వై ఏపీ నీడ్స్ జగన్'



పార్టీ జెండా ఎగురవేస్తున్న సురేష్‌యాదవ్, రామ్‌ప్రసాద్, కన్నబాబు

మల్కాపురం : జీవీఎంసీ 59వ వార్డు వాయుపుత్రకాలనీ 331 సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు.

పశ్చిమ క్లస్టర్–2 అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇండ్రస్టియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్ అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయం పరిధిలో లబ్ధి పొందిన వారి వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, మంజు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన కార్యకర్తకు ఆనంద్‌కుమార్ పరామర్శ



గాయపడిన కార్యకర్త యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఆనంద్‌కుమార్

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డు ప్రాంతానికి చెందిన పార్టీ కార్యకర్త అరుణ్‌కుమార్ ఇటీవల ప్రమాదంలో గాయపడిన సంగతి తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ గురువారం పరామర్శించి ధైర్యం చెప్పారు. తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో పూర్వం మాదిరిగా సేవలందించాలని ఆకాంక్షించారు. వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, బిల్డర్ శ్రీను, పశ్చిమ క్లస్టర్–2 అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, పిలక రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరాజుపాలెం యూపీహెచ్‌సీ వైద్యాధికారిగా మానస



డాక్టర్ మానసను అభినందిస్తున్న వైద్య సిబ్బంది

విశాఖ విద్య: బుచ్చిరాజుపాలెం డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా నమ్మి మానస నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆమె బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన డాక్టర్ దీపిక రెగ్యులర్ నియామకంలో భాగంగా అనకాపల్లి జిల్లా రాంబిల్లి పీహెచ్‌సీలో చేరారు. దీంతో డాక్టర్ మానసను డీఎంహెచ్‌వో ఇక్కడ నియమించారు. ఎస్ఏడీ ప్రాంతం స్థానికురాలు కావటంతో రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా డాక్టర్ మానసకు యూపీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఆరోగ్య ప్రాప్తిరస్తు

ఒకప్పుడు ప్రభుత్వాస్పత్రులంటే అరకొర వసతులు, శిథిల భవనాలతో కళావిహీనంగా ఉండేవి. సర్కారు వైద్యం అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వైద్య ఆరోగ్య కేంద్రాల అభివృద్ధిపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ప్రభుత్వాస్పత్రులు ఆధునాతన హంగులు, అత్యాధునిక సదుపాయాలతో కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా రూపుదిద్దుకున్నాయి.

- రూ. కోటీ 26 లక్షలతో 63వ వార్డు యూపీహెచ్‌సీ నిర్మాణం
- ల్యాబ్, మందులు, వైద్యుల గది, రోగులకు వెయిటింగ్ హాల్ తదితర హంగుల ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



యూపీహెచ్‌సీలోని ల్యాబ్



ఇది కదా అభివృద్ధి



63వ వార్డులో నిర్మించిన నూతన యూపీహెచ్‌సీ

సింధియా: జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో నిర్మించిన యూపీహెచ్‌సీ ప్రైవేట్ ఆస్పత్రులకు ఏ మాత్రం తీసిపోని రీతిలో రూ. కోటీ 26 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలందిస్తోంది. వైద్య సిబ్బంది గదులతో పాటు రోగులకు ప్రత్యేక వార్డులు, ఇతర గదులను అత్యాధునిక సదుపాయాలతో నిర్మించారు.

యూపీహెచ్‌సీ అభివృద్ధిపై మరింత దృష్టి..

జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో నిర్మించిన యూపీహెచ్‌సీ అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్కప్పుడు ఇక్కడ ఎటువంటి ఆస్పత్రి లేక వైద్యం కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు. కానీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా క్రాంతినగర్‌లో యూపీహెచ్‌సీ నిర్మించడంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలందుతున్నాయి. అటు వైద్య సిబ్బందికి, ఇటు ప్రజలకు అవసరమైన వసతులను అందుబాటులోకి తెచ్చే విధంగా యూపీహెచ్‌సీ నిర్మాణం చేపట్టారు. వైద్యులకు ప్రత్యేక గదులు, రోగులకు వెయింటింగ్ హాల్, మందులిచ్చే గది, ఆపరేషన్ థియేటర్, స్టాఫ్‌రూమ్, ల్యాబ్, మీటింగ్ రూమ్, రోగుల వార్డు వంటి వాటిని ఇంజినీరింగ్ అధికారులు అద్భుతంగా నిర్మించారు.

మరిన్ని వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం..

ఎకేసీ కాలనీ యూపీహెచ్‌సీకి మరిన్ని వైద్య సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలుకు పంపారు. దీనిపై పశ్చిమ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆడారి ఆనంద్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అవి మంజూరైతే ఎకేసీ కాలనీ యూపీహెచ్‌సీకి మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. అంబులెన్స్, ప్రసూతి విభాగం, ల్యాబ్, రోగులకు ప్రత్యేక గదులతో పాటు మరిన్ని సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. ఫలితంగా దూరంగా ఉన్న కేజీహెచ్‌తో పాటు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నిర్వహణ వేళలు..

ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాధారణ వైద్య సేవలు అందుబాటులో ఉండగా, ప్రత్యేక వైద్య నిపుణులు మాత్రం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు వైద్యసేవలు అందిస్తారు. ప్రతి రోజు 60 నుండి 70 మంది వరకు ఔట్ పేషెంట్లు (ఓపీ) సమోదవుతుంది. ఉచితంగా మందులు, రక్తపరీక్షలు వంటివి అస్పత్రి ఆవరణలోనే చేస్తున్నారు.

మెరుగైన వైద్యం అందుతోంది..



క్రాంతినగర్‌లోని యూపీహెచ్‌సీకి వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్యం అందుతోంది. కొత్తగా నిర్మించిన ఆస్పత్రి భవనంలో సకల సదుపాయాల ఉండడం వల్ల రోగులకు సంతృప్తికరమైన ఉచిత వైద్యాన్ని సకాలంలో అందిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నాం. ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి కృషి చేస్తాం.

– పిలక రామ్మోహన్‌రెడ్డి, వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి

క్రాంతినగర్‌లో రోజువారీ వైద్యసేవలు ఇలా..

సోమవారం	: జనరల్ ఫిజీషియన్
మంగళవారం	: జనరల్ ఫిజీషియన్, స్త్రీల వైద్య నిపుణులు
బుధవారం	: జనరల్ ఫిజీషియన్, పిల్లల వైద్య నిపుణులు
గురువారం	: జనరల్ ఫిజీషియన్
శుక్రవారం	: జనరల్ ఫిజీషియన్
శనివారం	: జనరల్ ఫిజీషియన్, ఎముకల వైద్య నిపుణులు
ఆదివారం	: సెలవు

ఇబ్బందులు తొలిగాయి..



గతంలో కాంత్రినగర్‌లో ఆస్పత్రి సదుపాయం లేక దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడేవాళ్లం. ఉదయం బయలుదేరి వెళ్లేసరికి ఓపీ సమయం అయిపోయేది. కానీ ఎకేసీకాలనీలో కొత్తగా నిర్మించిన యూపీహెచ్‌సీ వద్ద ఓపీ దగ్గర పేషెంట్లు వేచి ఉండడానికి ప్రత్యేకంగా గది ఏర్పాటు చేయడంతో రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేవు. సాఫీగా ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించుకుని వెళ్తున్నాం.

– వాసుపల్లి అన్నపూర్ణ, 63వ వార్డు

వైద్యసేవలు అమోఘం..



గతంలో కంటే వైద్యసేవలు అమోఘంగా ఉన్నాయి. అత్యాధునిక ట్రీట్‌మెంట్ అందుబాటులోకి వచ్చింది. వైద్య సిబ్బంది రోగులతో ప్రవర్తించే తీరు చాలా బాగుంది. ప్రభుత్వాస్పత్రుల అభివృద్ధిపై ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధ చాలా బాగుంది. ఇటువంటి పేదల ప్రభుత్వం మళ్లీ రావాలని కోరుకుంటున్నాం.

– దాసరి రవి, 63వ వార్డు

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- అందుకే మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలి
- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్
- 52, 62 వార్డుల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్'



గౌరీనగర్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు



52వ వార్డు కార్యక్రమంలో మాట్లాడుతున్న సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



62వ వార్డు కార్యక్రమంలో మాట్లాడుతున్న బద్రీనాథ్

విశాఖ విద్య: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నా.. సంక్షేమ పథకాలు ప్రజలకు సవ్యంగా అందాలన్నా మళ్లీ ముఖ్యమంత్రి జగనన్నే కావాలని వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు జియ్యాని శ్రీధర్, క్లస్టర్ ఇన్‌చార్జి పల్ల ఎర్నికుమార్ పర్యవేక్షణలో నాయకుడు జియ్యాని మారుతి ఆధ్వర్యంలో గురువారం 52వ వార్డు గౌరీనగర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో వివిధ పథకాల కింద లబ్ధిదారులకు మంజూరు చేసిన వివరాల పోస్టర్‌ను, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక, రాకముందు రాష్ట్రంలో అభివృద్ధి– సంక్షేమం ఏ విధంగా ఉందో ప్రజలు ఆలోచించాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఏం చేశారన్న విషయాన్ని గడపగడపకు వెళ్లి తెలియజేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సచివాలయానికి సంబంధించి వివిధ పథకాల కింద కోట్లాది రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు వారి స్వలాభం కోసమే పాకులాడుతున్నారన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమం గురించి పార్టీ నాయకులకు ఆడారి వివరించి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. పశ్చిమ నియోజవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఆడారి ఆనంద్‌కుమార్ విశేష కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి.ఎస్.కృష్ణ, జీవీఎంసీ అధికారులు, వివిధ వార్డుల కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జిలు, పార్టీ మండల అధ్యక్షులు, జేసీఎస్ క్లస్టర్ కన్వీనర్లు, సచివాలయ క్లస్టర్ కన్వీనర్లు, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

జగనన్నకే ప్రజల మద్దతు

సింధియా: సంక్షేమ పథకాలు, సుపరిపాలన ద్వారా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచి వల్లే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ అన్నారు. 62వ వార్డు జాలరి వీధి సచివాలయం పరిధిలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం బద్రీనాథ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధించిదన్నారు. ప్రజా సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టిన ఆయన చరిత్రలో నిలిచిపోతారన్నారు. అందుకే సీఎం జగన్‌కే మళ్లీ పట్టం కడదామని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించే బుక్‌లెట్లు, కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షులు బీశెట్టి గణేష్, భోగవిల్లి నాగభూషణం, సూరాడ అనుదీప్, పీలా అనంత్, వార్డు వలంటీర్లు, గృహసారథులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ సరకుల పంపిణీపై ఆనంద్ ఆరా



రేషన్ సరకులను పరిశీలిస్తున్న ఆనంద్‌కుమార్

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డు పరిధి శ్రీహరిపురం, జవహర్‌నగర్ పాంతాల్లో గురువారం సాయంత్రం రేషన్ సరకుల పంపిణీని వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పరిశీలించారు. తొలుత బియ్యం నాణ్యత, అనంతరం ఎలక్ట్రానిక్ తూకాన్ని పరిశీలించారు. ప్రతినెల సక్రమంగా బియ్యం, ఇతర సరకులు సరఫరా చేస్తున్నారా లేదా అని సరకులు తీసుకోవడానికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. సరకుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులున్న తనను సంప్రదించాలని లబ్ధిదారులకు సూచించారు. వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్, పశ్చిమ క్లస్టర్–2 అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, 61వ వార్డు పార్టీ అధ్యక్షుడు జీవీఎస్ఎన్ రాజు (కేబుల్ వాసు) తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో నాయకుల పర్యటన

61వ వార్డులో మార్కెట్ ఆధునీకీకరణకు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కొత్తపాలెంలో పూడిక తొలగింపు పనులను పరిశీలిస్తున్న రేణుకా గోపాలకృష్ణ



60వ వార్డులో ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆనంద్‌కుమార్

మల్కాపురం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పారిశ్రామిక ప్రాంతంలోని పలు వార్డుల్లో ముంపునకు గురైన ప్రాంతాలను ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ గురువారం పర్యటించి అక్కడి సమస్యలను పరిశీలించారు. తొలుత ఆయన 59వ వార్డు ఎంఐజీ, గణపతినగర్ తదితర కొండవాలు ప్రాంతాల్లో వర్షాలకు కూలిన రక్షణ గోడలను, అనంతరం 60వ వార్డు పరిధి గెడ్డ ప్రాంతాలను పరిశీలించారు. 61వ వార్డు జనతాకాలనీ, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ భయం వద్దని, ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో భాగంగా 61వ వార్డు మల్కాపురం, మార్కెట్ వీధి వద్ద సుమారు రూ. 49 లక్షల వ్యయంతో జరిగే మార్కెట్ ఆధునీకరణ పనులకు వార్డు కార్పొరేటర్ కొణతాల సుధతో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే మల్కాపురం ప్రైమరీ పాఠశాల వెనుక సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, స్థానిక బాపూజీ కాలనీలో సీసీ రోడ్డు, సీసీ కాలువల నిర్మాణ పనులకు, ప్రియదర్శిని కాలనీలో సామాజిక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, 60,61 వార్డుల కార్పొరేటర్లు పి.వి.సురేష్, కొణతాల సుధ, పిలక రామ్మోహన్‌రెడ్డి, 61వ వార్డు అధ్యక్షుడు జీవీఎస్ఎన్ రాజు (కేబుల్ వాసు), పశ్చిమ క్లస్టర్–2 అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు పాల్గొన్నారు.

కొత్తపాలెం ముంపు ప్రాంతాల పరిశీలన ..

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం ముంపు ప్రాంతాల్లో ఆ వార్డు క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ పర్యటించారు. సాయిగణపతినగర్ శివారు ప్రాంతాల్లో పూడికలు తీసే పనులను పర్యవేక్షించారు. గెడ్డలు, కాలువల్లో పూడికలు తీయాలని శానిటరీ అధికారులను కోరారు. భవిష్యత్తులో ముంపు బాధ లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.



రామకృష్ణానగర్‌లో అధికారులతో మాట్లాడుతున్న బెహరా భాస్కరరావు

కొండవాలు ప్రాంతాలను పరిశీలించిన బెహరా..

జీవీఎంసీ 91వ వార్డు కొండవాలు ప్రాంతాలను జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు గురువారం పరిశీలించారు. రామకృష్ణానగర్ కొండవాలు ప్రాంతంలో గత ఏడాది కొండ చరియలు విరిగి పడ్డాయని తెలిపారు. పాక్షిక రక్షణ చర్యలు చేపట్టారని, శాశ్వత చర్యలు చేపట్టి రిటర్నింగ్ వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. డీఈ విజయ్‌కుమార్, బండి దుర్గేష్, టి. రమేష్, సత్యకళ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ప్రశంసాపత్రాల అందజేత



విద్యార్థినులతో అధ్యాపకులు భాగ్యలక్ష్మి, అనసూయాదేవి

మల్కాపురం : సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల సెమినార్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకురాలు ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయాదేవి ప్రశంసా పత్రాలు అందించారు. ప్రిన్సిపాల్ ప్రేమకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.